
Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.85
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(5), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# "ఎబినేజర్ అనబడే మాదిగ నింబోడు" కథానికా విశ్లేషణ

**పి. నారాయణరావు,**
**తెలుగు అధ్యాపకులు,**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పు),**
**శ్రీకాకుళం.**

**డా. దొడ్డి ప్రవీణ,**
**తెలుగు అధ్యాపకులు,**
**ఎస్.వి .ఎల్ . ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,**
**భీమునిపట్**

మాదిగ నింబోడి కథ కాశీభట్ల వేణుగోపాల్ గారు రచించిన విషాద ఏకాంతం కథా సంకలనంలోనిది. ఈ కథలో మాదిగ నింబోడి బాధామయ జీవితం చిత్రించబడింది. నింబోడి విలాసాలు వాడి కళాకదన రంగ కౌశలములు అతగాడి దొంగతనాలు పోలీస్ స్టేషన్ల చుట్టూ చుట్టాలింటికి వెళ్లి వచ్చినట్లు అతగాడి వేషాలు అన్ని చిత్రించబడ్డ అద్భుతమైనటువంటి కథ ఇది.

చర్చిలో ఫాదర్ నింబోడికి పెట్టిన పేరు యబ్బేజర్. ఊళ్లో వాళ్ళందరూ అబ్బిగాడు అని పిలుస్తుంటారు. పొట్టివాడు దొడ్డి కాళ్ళు మాసిన గళ్ళచొక్కా లొడుగు ఖాళీ నిక్కరు పూకంటితో మరుగుజ్జులా కనిపిస్తాడు. కానీ వాడి గాధ వింటే అగ్నిపర్వతం మనలో బద్దలవ్వక మానదు. ఎబినేజర్ కథ ఓ మట్టి మనిషి కథ. ఈ సభ్య సంఘానికి పట్టని ఓ మామూలు మాదిగోడి కథ. అదే కాలి కాలి ఇక కాలను మిగలని ఓ కట్టె మనిషి వ్యధ అనిపిస్తుంది. మహా గాయకుడు. భానుమతి గారి "మనసున మల్లెల "పాట అబ్బి గాని నోట ఓ అద్భుతం.

చిన్ననాడు తన తల్లి తాను ఏడిస్తే నోట్లో సారాయి బోసి దొరకాడికి పోయేటిదని నాలుగేళ్లు గడిచేసరికి అమ్మ కోసం గాక సారాయి కోసం ఏడవడం మొదలెట్టినాడనే మాట అబ్బిగాన్ని చదివిన ఏ పాఠకుడైన కంటతడి పెట్టకుండా ఉండలేడు. నింబోడి తల్లి గురించి చెప్పేటప్పుడు రచయిత వాడి నోటి వెంట పలికించిన మాండలిక భాష మహాద్భుతం.ఇది రచయితకు రాయలసీమ మండలికంపై గల పట్టుకు నిదర్శనం గా మనం చెప్పవచ్చు.

" మా యమ్మ మూతి మతికిల్యా..
దాన్నొసట్న అద్దరూపాయి మందం పచ్చ మతికి
దాని మెల్ల నల్ల దారం మతికి
ఆ దారానికేల్లాడతాండ్య ఒక రాగి బొట్టు మతికి
మా యమ్మ జచ్చిందినం మతికి
మల్ల దాన్ని గుంత చేయడం మతికిళ్యా.."

పోలీసు స్టేషన్ లో సీఐ శ్రీరాం అడిగినప్పుడు తనకు రెండు తెల్ల కార్డులు ఉన్నాయని అందులో ఒక కార్డు ఆత్మకూరులో ఉన్నదని దానికి నెలకు తనుకు అయ్యన్నూరు రూపాయలు ఇస్తున్నారని చెప్పినప్పుడు నింబోడిలో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న మోసగాడిని చూస్తాం. పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరాం బ్రాందీ షాప్ జోలికి పోకన్నప్పుడు అబ్బిగాడు అన్నమాటలు సీఐ శ్రీరాంను కదిలించి వేస్తాయి. తాను దుడ్డు ఇచ్చినప్పటికీ తన పెండ్లాం కావాలని అడిగాడని అందుకు తాను అలా ప్రవర్తించానని చెప్పుకొస్తాడు. ఆ సందర్భంలో ఎబినేజర్ అన్న మాటలు మామూలు మనుషులను కూడా కదిలించక మానవు. ఆ మాటలు..."తొస్సోన్నే దొరా, పొట్టి నా కొడ్కునె దొరా, పూకంటోన్నె దొరా, మాదిగ నా కొడ్కునె దొరా లంజకొడ్కునె దొరా, పీనీల్లెత్తెటోన్నె దొరా, గానీ కొజ్జోన్నయితే కాదు గదా దొర.."

మరి కొన్నాళ్లకు అబ్బిగాడు వ్యాపారస్తుడవుతాడు. ఆకుకూరలు అమ్మడం మొదలెడతాడు. వాడిది ఏ రంగమైనా రాజు అనిపించేలా ఉంటుంది. చెక్ పోస్ట్ దగ్గర తక్కువకు కొని రూపాయి రెండు ఎక్కువకు అమ్ముతుంటాడు. ఆ సమయంలో వాడి వ్యాపారం చూస్తే వాడు ఏదో మార్కెట్ మొత్తం వాడిదే అన్నట్టు కనబడతాడు. రచయిత నింబోడికి డిస్ప్లే విరిగిన ఫోన్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(5), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.11.85
www.ijmer.in

ఇచ్చినప్పుడు సిమ్ కూడా నువ్వే వేయించి  ఇమ్మన్నప్పుడు అతనిలో మనకు అహంకారం కన్నా అమాయకత్వం కనిపిస్తుంది. ఎప్పుడు మందు కావాలన్నా ఫోన్ కొట్టు అన్నప్పుడు వాడి నైర్మల్యమైన  మనసు మనకు కనబడుతుంది.

ఇక అబ్బిగాడి ప్రేమ కథ వింటే మనలో చాలామందికి నవ్వు రాక మానదు. ఇక ఇంతవరకు ప్రేయసి లేని వాళ్ళు ప్రేమించని వాళ్ళు వాడి కథ వింటే కుళ్ళుకు చావాల్సిందే!

అబ్బిగాడు లేపుకొచ్చిన అమ్మాయి పేరు ఒన్నూరక్క. అబ్బా అమ్మలకి ఐదుగురు ఆడ సంతతి అయితే అందులో నడిపిది.ఒన్నూరక్క కున్న మచ్చల రోగం వల్ల ఏ ఒక్కడు పెళ్లి చేసుకోకపోవడం వల్ల  నింబోడు దాన్ని లేపుకొచ్చినాడు. ఆ సమయంలో రచయిత  వాడి నోటి వెంట పలికించిన మాటలు నవ్వు తెప్పిస్తాయి.  వాడిలో నేను మగాన్ని  అనే ఆత్మవిశ్వాసం తొనికిసలాడే విధంగా ఉంటుంది. వాడి అంగవైకల్యానికి వాడు ఏనాడు  చింతించింది లేదు.  వాడి హృదయం మనసు ఎగిసిపడుతున్న కడలి తరంగాలు.

ఎల్ఐసి శ్రీనివాసరెడ్డి ఎల్లమ్మకు చల్లదనం చేస్తున్నప్పుడు తప్పిడి కొడుతూ కనిపిస్తాడు నింబోడు వాని గురించి రచయిత అడిగినప్పుడు శ్రీనివాసరెడ్డి చెప్పిన సమాధానం విని రచయిత ఆశ్చర్యపోతాడు.

" వాడా పూకంటోడా.. మనూరు ముష్టిపల్లోడే గదనా.. తప్పెటంటే ఆ తొస్సినాకొడుకే కొట్టాల్నా.. ఏమంటే బాగ మందేయించాల్నా యిప్పుడు కర్నూల్లోనే సెప్టిక్ ట్యాంక్
వాళ్ల దగ్గర్చేస్తున్నాడు. నింబోడు వాని పేరు. తప్పెటపట్కుంటే పై తెలీదు వానికి..పల్లెెప్పుడో  యిడిచి పెట్నాడన్న.."అన్న శ్రీనివాసరెడ్డి మాటలు నింబోడి మీద రచయితకున్న అభిప్రాయాన్నమార్చి వేస్తాయి.
మాదిగవాడిగా జన్మించి అనేక బాధలు అనుభవిస్తున్నప్పుడు గుర్రం జాషువా గారి గబ్బిలం మనకు గుర్తు రాకుండా ఉండదు.
" వాణినుద్ధరించు భగవంతుడే లేడు
మనుజుడెట్లు వాణి గణికరించు
వాడు జేసి కొన్న పాప కారణమేమో
ఇంతవరకు వాని  కెరుక లేదు 1

వాని రెక్కల కష్టంబు లేని నాడు
సస్యరమ పండి పులకింప సంశయించు
వాడు చెమ్మట లోడ్చి ప్రపంచమునకు
భోజనము పెట్టు వానికి భక్తి లేదు" 2
ఈ గబ్బిలం లోని  వ్యధలు మన నింబోడు అనుభవించకుండా ఉండడు.

ఉరగమ్మ సంబరాలకు ముష్టిపల్లికి రమ్మని  ఇప్ప సారా కూడా  ఉంటుందని నువ్వు బాపనోని వని ఎవరికీ చెప్పనని అన్నప్పుడు నిమ్బోడిలో మనకు సభ్య సమాజ మర్యాదస్తుడు  కనిపిస్తాడు. ముష్టిపల్లిలో వెంకట్రామిరెడ్డి తో మాట్లాడుతున్నప్పుడు నింబోడిలో ఓ తత్వవేత్తను మనం చూస్తాం.ఇప్పసారా కొంచెం ఎక్కువగా తాగిన రచయితకు బయట అంత శకలాలుగా కనిపిస్తుంటాయి. వాంతి కూడా అవుతుంది. అప్పుడు నింబోడు చెప్పిన జాగ్రత్త మాటలతో ఆయనలో వైద్యుడు కనిపిస్తాడు. ఓ మాటు అబ్బిగాడు గంజాయి పొట్లాలతో పోలీసులకు దొరుకుతాడు. పోలీసులు వాడిని ఎన్ని మాటలు అన్నా వాడి ముఖంలో ఆ సమయంలో ఏ భావము కనిపించదు. చీటికిమాటికి పోలీస్ స్టేషన్కు వచ్చే వన్నూరక్క గంజాయి దొరకటంతో కనిపించదు.

బైబిలు పట్టుకొని వారం వారం చర్చికి ఎందుకు వెళ్తావు అని రచయిత అడిగిన ప్రశ్నకు ట్రేడ్ మార్క్ నవ్వు నవ్వి అక్కడ ఇరవై మరుగుదొడ్లు ఉన్నాయి దొడ్డికి పది లెక్కన అక్కడ పనిచేస్తున్నానని వాళ్లలో నేను కూడా ఒకటనే వెళ్తానని చెప్పిన నింబోడిలో మనకు మహా మేధావి కనిపించక మానడు.చివరగా రచయితవాన్ని చూసింది అతని ఇంటి దగ్గర.. తెల్లారేసరికి ఇంటి దగ్గర ఉన్నాడు. రచయిత ఏమి అడిగినా మాట్లాడకుండా..

**INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH**
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(5), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.11.85
www.ijmer.in

"నేన్నమ్మిన... నిన్ను నమ్మిన, మంచులెన్నొల్ల నమ్మిన, ఒన్నూరక్కన్గూడ నమ్మిన..నేను నీకు మంచోడినేనా?" అన్న మాటలు సూటిగా రచయిత హృదయానికి తాకుతాయి.ఆయన గొంతు తడి ఆరిపోతుంది. మాట రాకుండా నిలిచిపోతుంది. నింబోడు ఎప్పుడూ లేనిది నమస్కారం చేసి వెనుతిరిగినప్పుడు వాడిలో అంతకుముందు తనెప్పుడూచూడని చదవని నింబోడు కనబడతాడు.

ఒక మాటలో చెప్పాలంటే నింబోడు చదువు కోని బాల విజ్ఞాన సర్వస్వంగా ఈ కథ చదివిన మనకు అనిపించక మానదు. చదువుకున్నోళ్లు చాలామంది కన్నా ఈ పూకంటోడు ప్రపంచాన్ని అందులోని మనుషులను చాలా దగ్గరగా చూసిన వాడు. నింబోడి జీవితం నిప్పుల గండం. అదే సంతోషించే సమయంలో వాడు ముఖం నవ్వుతూ అంతకుముందు ఏమీ జరగనట్టు నవ్వేటి వాడు. ఇంతకంటే గొప్ప తత్వవేత్త ఏ చదువుకున్న వాడిలో మనకు కనిపించడు. మాదిగ నింబోడి కథ అట్టడుగున అనిగిమనిగి నలిగి చితికిపోయిన ఒక బలహీను యదార్ధ గాధ...

ఉపయుక్త గ్రంథ సూచి:

1. కాశీభట్ల వేణుగోపాల్ కథలు- కాశీభట్ల వేణుగోపాల్
2. కథా శిల్పం- వల్లంపాటి వెంకటసుబ్బయ్య 3. కథానిక- స్వరూప స్వభావాలు పోరంకి దక్షిణామూర్తి
4. గబ్బిలం- గుర్రం జాషువా

పాద సూచికలు
1. గబ్బిలం- గుర్రం జాషువా- మొదటి భాగం- ఏడవ పద్యం
2. గబ్బిలం- గుర్రం జాషువా- మొదటి భాగం- నాలుగవ పద్యం